సమన్వయలోపం.. భక్తులకు శాపం!

● పోలీసులకు, ఉత్సవ కమిటీ ప్రతినిధులకు కుదరని ఏకాభిప్రాయం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, పోలీసుల మధ్య సమన్వయలోపం భక్తులకు శాపంగా మారింది. ప్రతి యేటా గణపతిని అర్ధరాత్రి ఒంటిగంట వరకు దర్శించుకునే అవకాశం కల్పించేవారని, మెదటి రోజున రాత్రి 11 గంటలకే మైక్‌లు నిలిపేసి రాత్రి 12 గంటల అనంతరం లైట్లు ఆర్పివేయడంతో వందలాది మంది భక్తులు నిరాశతో వెనుతిరిగారని ఉత్సవ కమిటీ ప్రతినిధులు చెబుతున్నారు. ఉత్సవాల ప్రారంభానికి ముందు కమిటీతో పాటు ముఖ్యమైన వారితో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై చర్చిద్దామని పోలీసులు చెప్పినా సమావేశం నిర్వహించకపోవడం వల్లే సమన్వయం లేకుండా పోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. స్థానికులతో పాటు ఉత్సవ కమిటీ సభ్యుల కోసం పాస్‌లు మంజూరు చేయమంటే చేయక పోగా, ఉత్సవ కమిటీలు వేర్వేరుగా ముద్రించిన పాస్‌లపై పోలీసులు సంతకాలు చేయడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఓ కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన పాస్‌లపై సెంట్రల్ జోన్ డీసీపీ పేరు ముద్రించి దానిపై కన్వీనర్ సంతకం చేయడాన్ని పోలీసులు తప్పుపడుతున్నారు. ఆ పాస్‌లు కనిపిస్తే చింపేస్తున్నారు.

స్థానికులకు తిప్పలు

ఖైరతాబాద్ స్థానికులకు గణేశ్ ఉత్సవాలతో ఇబ్బందులు తప్పడం లేదు. బయటకు వెళ్లాలంటే పోలీసులు అనుమతించడంలేదని, కనీసం ఉదయం పూట పిల్లలను పాఠశాలలకు పంపే సమయంలోనైనా బారికేడ్లను తొలగించాలని కోరుతున్నారు. స్థానికులు వెళ్లే దారిలో ఉత్సవ కమిటీకి చెందిన ఒకరిని ఉంచి దర్శనానికి అనుమతించేలా ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.



భారీ గణపతి వద్ద విధుల్లో పోలీసులు

ఖైరతాబాద్ గణపతికి

75 అడుగుల జంధ్యం, కండువా, గరికమాల సమర్పణ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): శ్రీ సప్తముఖ మహాశక్తి గణపతికి ఖైరతాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం వారు భారీ ఊరేగింపుతో జంధ్యం, కండువా, గరికమాల, పట్టు వస్త్రాలను శనివారం సమర్పించారు. 75 అడుగుల జంధ్యాన్ని తెలంగాణ ఎన్నికల కమిషనర్ పార్థసారథి, 75 అడుగుల కండువాను విశ్రాంత ఐఏఎస్ చిరంజీవులు, 75 అడుగుల గరికమాలను ప్రభుత్వ కార్యదర్శి సురేంద్రమోహన్ సమర్పించారు. దేవతా మూర్తులకు పట్టు వస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో ఐఏఎస్ వెంకటేష్, ట్రాఫిక్ డీసీపీ వెంకటేశ్వర్లు, దక్షిణ మధ్యరైల్వే సీపీఆర్ఓ శ్రీధర్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు కడారి శ్రీధర్, గౌరవ అధ్యక్షుడు గుర్రం కొండయ్య, ప్రధాన కార్యదర్శి ఏలె స్వామి పాల్గొన్నారు.



భారీ గణపతికి పద్మశాలి సంఘం వారి జంధ్యం సమర్పిస్తున్న అతిథులతో ఉత్సవ కమిటీ ప్రతినిధులు





లడ్డూలు పంపిణీ చేస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

ప్రసాదాల పంపిణీ

ఖైరతాబాద్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ గణేశ్ భక్తులకు ఈ యేడాది ప్రసాదాల వితరణకు ఉత్సవ కమిటీ శ్రీకారం చుట్టింది. మొదటి రోజు ఎమ్మెల్యే దానం నాగేందర్ వితరణతో 15వేల మందికి లడ్డూలను పంపిణీ చేశారు. ఆదివారం హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో చక్కెర, బెల్లం పొంగల్‌ను పంపిణీ చేశారు. జలమండలి అధికారులు తాగునీటి కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ యేడాది దివ్యాంగులకు, గర్భిణులకు నేరుగా దర్శనం చేయించేందుకు ప్రత్యేకంగా యువ కమిటీని ఏర్పాటు చేశారు.



నియామకపత్రం అందుకుంటున్న పల్లపు గోవర్దన్

భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి

సెంట్రల్ కమిటీ కార్యనిర్వాహక సభ్యుడిగా గోవర్ధన్

బంజారాహిల్స్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి సెంట్రల్ కమిటీ కార్యనిర్వాహక సభ్యుడిగా ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన పల్లపు గోవర్ధన్ నియమితులయ్యారు. ఈమేరకు కమిటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి శనివారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ భాగ్యనగర్ ఉత్సవ సమితిలో అనేక పదవుల్లో పనిచేసినట్లు చెప్పారు. వినాయక మండపాల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రతీ రోజు మండపాలను సందర్శించి నిర్వాహకులతో సంప్రదింపులు చేయనున్నట్లు చెప్పారు. నిమజ్జనానికి అధికారులకు సహకరిస్తూ శోభాయాత్ర శోభాయమానంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.

జైజై గణేశా

● ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

● బస్తీలు, కాలనీల్లో ప్రత్యేక పూజలు

గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అపార్ట్‌మెంట్లు, బస్తీలు, కాలనీల్లో మండపాలను ఏర్పాటు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ప్రజాప్రతినిధులు, బస్తీ, కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు ప్రత్యేక పూజలు చేశారు. విఘ్నాలు తొలగించాలని గణనాథుడిని వేడుకున్నారు. పలు మండపాల వద్ద సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించారు.



క్యాంపు కార్యాలయంలో పూజాధికాలు నిర్వహిస్తున్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

బంజారాహిల్స్/పంజాగుట్ట/ఎర్రగడ్డ/బోరబండ/అమీర్‌పేట/సనత్‌నగర్/యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ఉదయం నుంచే ఆలయాల్లో భక్తులు దైవదర్శనానికి పోటెత్తారు. బంజారాహిల్స్ బసవతారకం కేన్సర్ ఆస్పత్రి వద్ద విజయగణపతి ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పూజాధికాలు చేశారు. ఎల్లారెడ్డిగూడ గంగాధర భక్త సమాజ్‌లో బస్తీ పెద్దలు శంకర్‌రావు, గొంటి శ్రీనివాస్‌యాదవ్, వనం శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, కుమార్‌చౌదరి యాదవ్, సంతోష్‌గౌడ్ తదితరులు పూజలు చేశారు. బల్కంపేట నివాసితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ వీర హనుమాన్ సాయి బాబా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాడు. రాజీవ్‌నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద ఆదివారం మహిళలకు, పిల్లలకు రన్నింగ్, షెటిల్, ఫుట్‌బాల్ తదితర పోటీలను నిర్వహించారు. విద్యార్థులు క్రీడారంగంలో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ కిలారి మనోహర్ అన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కార్యదర్శి సత్యనారాయణ, సభ్యులు చౌదరి, రజిని, గఫార్, సయ్యద్, చాంద్, జగన్ పాల్గొన్నారు. జవహర్‌నగర్‌లో వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్, ఏసీపీ మోహన్ కుమార్, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సనత్‌నగర్, ఎర్రగడ్డ, మోతీనగర్ తదితర ప్రాంతాల్లో బాలానగర్ డీసీపీ సురేష్, ఏసీపీ హన్మంతరావు సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ కె శ్రీనివాసులు పూజలు చేశారు.



ఫిలింనగర్‌లో 'టీమ్ ఆఫ్ గణేశ్ చతుర్థి' ఏర్పాటు చేసిన గణనాథుడు



ఎల్లారెడ్డిగూడ గంగాధర భక్త సమాజ్‌లో పూజలు చేస్తున్న బస్తీ పెద్దలు



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి తదితరులు



ఎస్ఆర్‌నగర్ వేంకటేశ్వర ఆలయం ఎదుట మండపంలో పూజలు చేస్తున్న కూతురు నర్సింహ, కాలె శ్రీనివాస్ తదితరులు



శ్రీకృష్ణానగర్ ఎ బ్లాక్‌లో పూజలు నిర్వహించిన ఉత్సవ కమిటీ కార్యదర్శి ఆర్.వేణుగోపాల్, శ్యామ్‌బాబు, కనకయ్యగౌడ్, గాలయ్య, ప్రసాద్‌రాజు, శాసనాల సురేష్, కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈ.ఎల్.రామయ్య, కోల శివకుమార్, మురళీధర్, మల్లారెడ్డి, కృష్ణమూర్తి తదితరులు



వెంకటరమణనగర్ కాలనీలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో మట్టి వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలో పాల్గొన్న పూర్వ విద్యార్థి విభాగ్ ప్రతినిధులు, ఆచార్యులు, విద్యార్థులు



సనత్‌నగర్ గణేశ్ మండపం వద్ద పూజలో మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రమోద్, వంశీకృష్ణ, అనుదీప్‌రెడ్డి, సాయికిరణ్ తదితరులు



పూజలు చేస్తున్న అమీర్‌పేట నీలగిరి బ్లాక్ గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మనోజ్ కుమార్ తదితరులు



ఫిలింనగర్ భగత్‌సింగ్‌నగర్‌లో భగత్‌సింగ్ యువసేన ఏర్పాటు చేసిన గణనాథుడు



గిరీష్ ఇయ్యపును సేవారత్న పురస్కారంతో సన్మానిస్తున్న బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి, వేణుగోపాలచారి తదితరులు

సాంస్కృతిక సంస్థల సేవలు అభినందనీయం

పంజాగుట్ట, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణలో సాంస్కృతిక సంస్థల సేవలు అభినందనీయమని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. భారత్ కల్చరల్ అకాడమీ రజతోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి బేగంపేటలోని పర్యాటక భవన్‌లో ఘనంగా జరిగాయి. ప్రముఖ సినీనటులతో లఘుచిత్రాలను నిర్మించిన అకాడమీ వ్యవస్థాపకుడు నాగబాల సురేష్ కుమార్‌ను ఆయన అభినందించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన గిరీష్ ఇయ్యపును సేవారత్న పురస్కారంతో సన్మానించారు. శారదాసాయి, భార్గవి, దక్షిణామూర్తి ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి ఎస్.వేణుగోపాలచారి, రిటైర్డ్ డీజీపీ సీఎన్ గోపీనాథ్‌రెడ్డి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, ప్రముఖ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, సినీనటులు రోజారమణి, కవిత, జె.ఎల్.శ్రీనివాస్, లోహిత్ కుమార్, నిర్మాత రాహుల్ యాదవ్, వివిధ రంగాల ప్రముఖులు అరిగెల నాగేశ్వరరావు, శ్రీనివాస్, వంశీరామరాజు, దైవజ్ఞశర్మ, ప్రసన్నకుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.



దళిత స్టడీసర్కిల్ భవనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ కోదండరామ్ తదితరులు

దళిత స్టడీసర్కిల్ భవనం పరిశీలన

యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): రెహ్మత్‌నగర్ ఎస్పీఆర్‌హిల్స్‌లోని దళిత స్టడీసర్కిల్ భవనాన్ని ఎమ్మెల్సీ కోదండరామ్ స్థానిక కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. భవనంలో ఏర్పాట్లపై ఆరా తీశారు. కార్యక్రమంలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వి.కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యమాత చర్చిలో భక్తులు

వైభవంగా ఆరోగ్యమాత జన్మదిన వేడుకలు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ఏసీగార్డ్స్‌లోని ఆరోగ్యమాత చర్చిలో వారం రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ప్రధాన ఘట్టమైన జన్మదిన వేడుక జరిగింది. ఇందులో వందలాది మంది పాల్గొని కొబ్బరి కాయలు, కొవ్వొత్తులతో ప్రార్థనలు చేశారు. తమ శరీరంలో అనారోగ్యంతో ఉన్న వెండి అవయవాలను కొనుగోలు చేసి ఆరోగ్యమాతకు సమర్పిస్తే పూర్తిగా నయం అవుతుందనే విశ్వసంతో ఎంతోమంది వాటిని కొనుగోలు చేసేందుకు భారీ లైన్లలో కనిపించారు. సాయంత్రం ఆరోగ్యమాత విగ్రహాన్ని పుర వీధుల్లో ఊరేగించారు. చర్చిలో సందర్శకులను ఉద్దేశించి తెలుగు, హిందీ, ఇంగ్లిష్, తమిళ్ భాషల్లో పాస్టర్లు ప్రసంగించారు. రాష్ట్రంతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర నుంచి భక్తులు రావడంతో చింతలబస్తీతో పాటు ఏసీగార్డ్స్ పరిసరాలు కిక్కిరిశాయి.

రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలి

● 19 నుంచి మాదిగల 'మేల్కొలుపు రథయాత్ర'

పంజాగుట్ట, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 19 నుంచి 30 వరకు మాదిగల 'మేల్కొలుపు రథయాత్ర' చేపడుతున్నామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి తెలిపారు. యాత్ర 19న హైదరాబాద్‌లో ప్రారంభమై 30న భువనగిరిలో ముగుస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఏ జిల్లాలో ఎస్సీ జనాభా ఎంత ఉందో వారి జనాభా దామాషా ప్రకారం ఆ జిల్లాల వారీగా రిజర్వేషన్ ఫలాలు అందాలనే ప్రతిపాదనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపాదించారని, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా వర్గీకరణ చేసే అవకాశం ఉందని, ఆ ప్రకారం తెలంగాణలోనూ జిల్లాల వారీగా వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని, ఒకరిని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించాలని మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, మాదిగ శక్తి రాష్ట్ర అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్నీ, జి.మల్లికార్జున్ డిమాండ్ చేశారు. సమావేశంలో మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు మైస ఉపేందర్, బుదాల బాబురావు, కనకం వంశీ, ఎర్రమళ్ల మొగులయ్య, బొర్రెల్లి సురేష్, నక్క మహేష్, సాయి పాల్గొన్నారు.

అధునాతన వైద్య విధానాలను అందిపుచ్చుకోవాలి

సనత్‌నగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): న్యూరాలజీ విభాగంలో అత్యాధునిక చికిత్స విధానమైన టీఎంఎస్‌తో పాటు ఇతర వైద్య విధానాలను అందిపుచ్చుకోవాలని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. నిమ్స్ ఆడిటోరియంలో ఆదివారం న్యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్వాన్స్‌డ్ ట్యాన్స్‌క్షనల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రాక్టీస్ చేస్తున్న వైద్యులు, అత్యాధునిక చికిత్సలపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిమ్స్ న్యూరాలజీ విభాగం హెడ్ డాక్టర్ సుప్రియాప్రభ, డాక్టర్ శిరీషా యారాడ, డాక్టర్ పద్మజ, వైద్యులు రాకేష్ బండారి, సబీనానాజ్, అఖిల్, హేమలత, అరుణ్, శాంతివీర్ తదితరులు పాల్గొన్నారు.



అడ్వాన్స్‌డ్ ట్యాన్స్‌క్షనల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమంలో బీరప్పతో పాటు వైద్యులు

ఉచిత వైద్యశిబిరానికి అపూర్వ స్పందన

బంజారాహిల్స్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డునంబర్.12లోని ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ సెంటర్‌లో ఆదివారం ఏషియన్ ఈఎన్‌టీ కేర్, వివేకానంద ఆస్పత్రుల నిర్వాహకులు సంయుక్తంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. దీనిని క్లబ్ అధ్యక్షుడు వైవై.రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అంజనేయులు మాట్లాడుతూ ఈఎన్‌టీ, గైనకాలజీ, బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలతో పాటు, వినికిడి, ఆర్థో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. శిబిరంలో కాలనీ వాసులతో పాటు క్లబ్‌సభ్యులు 200 మందికిపైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు నీలిమ, శివ, నేతి సాయిప్రసాద్, డాక్టర్ ప్రియాంకగుప్తా, మనీష, శివ, సందీప్, వేణుగోపాల్, యోదా డయాగ్నస్టిక్ సెంటర్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు గర్భిణులకు ఉచిత వైద్య శిబిరం

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): నీలిమ ఆస్పత్రి 'నీలిమ9' పేరుతో నేడు గర్భిణులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ఎండీ నీలిమాశ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. నీలిమ ఆస్పత్రిలో ప్రతి నెలా 9వ తేదీన గర్భిణులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో పేరు నమోదు చేయించుకున్న వారికి మధ్యాహ్న భోజన సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. గర్భిణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'కల్యాణలక్ష్మి'లో కమీషన్ల దందా!

● పది వేలు కమీషన్ తీసుకుని అనర్హులకు చోటు

● ప్రభుత్వ ఉపాధ్యాయురాలి కుమార్తెకు ఆర్థికసాయం

● ఎమ్మెల్యే చేతులమీదుగా అందుకున్న టీచర్ భర్త



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నుంచి భాగ్యలతకు బదులు కల్యాణలక్ష్మి చెక్కు అందుకుంటున్న ఆమె భర్త మధుసూదన్

సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): పేదలకు దక్కాల్సిన కొన్ని సంక్షేమ పథకాలు దళారుల కమీషన్ల దందాతో పక్కదారి పడుతున్నాయి. ఇందులో కల్యాణలక్ష్మి పథకం ఒకటి. ఈ పథకం కింద పేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లికి లక్షా నూట పదహారు రూపాయల ఆర్థిక సాయం అందిస్తారు. అయితే కొందరు నేతలు పదివేల దాకా కమీషన్ తీసుకుని అనర్హులకు ఆర్థిక సాయం మంజూరు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్‌లో తాజాగా ఓ ప్రభుత్వ ఉద్యోగి కూతురికి కల్యాణలక్ష్మి ఆర్థిక సాయం మంజూరు కావడం చర్చనీయాంశంగా మారింది. నగర శివారులోని ఓ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసే మీర్‌పేట్ నంది హిల్స్ కాలనీకి చెందిన మిద్దెల భాగ్యలత కూతురు మేఘన వివాహం గత నవంబరులో జరిగింది. భాగ్యలత ప్రభుత్వ ఉద్యోగి (టీచర్). ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆమె ఓటు హక్కు (ఐడీ నంబర్: వైయూవో 3269198) వినియోగించుకున్నట్లు ఓటరు జాబితాను బట్టి స్పష్టమవుతోంది. నిబంధనల ప్రకారం వీరికి కల్యాణలక్ష్మి పథకం వర్తించదు. కానీ కొందరు స్థానిక బీఆర్ఎస్ నేతలు దొడ్డిదారిలో పైరవీ చేసి వారికి ఆర్థిక సాయం (2023కేఎల్ 151170787) మంజూరు చేయించారు. ఇందుకు రూ.పది వేలు కమీషన్ తీసుకున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు కల్యాణలక్ష్మి పథకం వర్తించదు. మీర్‌పేట్‌లో ఓ టీచర్ కూతురికి ఆర్థిక సాయం అందినట్లు కొందరు నా దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం. ఇందులో తమ సిబ్బంది పాత్ర ఉంటే వారిపైనా చర్యలు తప్పవు.

- ఇందిరాదేవి, తహసీల్దార్, బాలాపూర్ మండలం



5	2023KL15 1170787	Barla Meghana/ Barla Madhusudhan	Meerpet	9849266592	HNO. 3-193/2/1, PLOT NO 737,NANDI HILLS	9	Barla Bhagyalatha

కల్యాణలక్ష్మి లబ్ధిదారుల జాబితాలో బర్ల మధుసూదన్, భ్యాగలత కుమార్తె మేఘన పేరు

'ఆమె'కు బదులుగా 'ఆయన'

సాధారణంగా కల్యాణలక్ష్మి పథకం చెక్కులు పెళ్లికూతురి తల్లి పేరు మీద మంజూరవుతాయి. కాబట్టి తల్లే తీసుకోవాల్సి ఉంటుంది. మేఘనకు ఆమె తల్లి భాగ్యలత పేరు మీద చెక్కు రాగా.. తండ్రి బర్ల మధుసూదన్ (భాగ్యలత భర్త) మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి చేతుల మీదుగా అందుకోవడం గమనార్హం! గతంలో ఆమె తన బదిలీ కోసం అప్పుడు మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి వద్దకు పలుమార్లు వెళ్లినట్లు సమాచారం. దాంతో ఆమెను సబిత గుర్తు పట్టే అవకాశం ఉందని గ్రహించిన మధ్యవర్తులు భాగ్యలతకు బదులు ఆమె భర్తను ఇటీవల మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తీసుకెళ్లి సబితారెడ్డితో చెక్కు అందించడం గమనార్హం. బాలాపూర్ రెవెన్యూ కార్యాలయంలోని కొందరు కింది స్థాయి సిబ్బంది లంచాలు తీసుకుని ఇలా పైరవీకారులకు ఆర్థిక సాయం మంజూరు చేయిస్తున్నట్లు తెలిసింది.



మహ్మద్‌గూడ ప్రధాన రహదారిపై పారుతున్న మురికినీరు

ప్రధాన రహదారిపై మురుగు పరుగు

బౌద్ధనగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ మహ్మద్‌గూడ ప్రధాన రహదారిపై నిత్యం మురికినీరు పారుతోంది. లక్షలు వెచ్చించి డ్రైనేజీ పనులు చేపట్టినా ఫలితం లేదు. మ్యాన్‌హోళ్లు పొంగి వారంలో ఐదు రోజులు మురికి నీరు ప్రధాన రహదారిపై పారుతుంది. ఈ రహదారిపై ప్రయాణించే వందలా మంది వాహనాదారులు, స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజీ సమస్య పరిష్కారించాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు. మురికినీరు రోడ్లపై నిల్వ ఉండటంతో దుర్వాసన రావటంతో పాటు దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కాలనీవాసులతో సమావేశమై మాట్లాడుతున్న రామకృష్ణ

కంటోన్మెంట్‌లోని సమస్యలను పరిష్కరిస్తాం

- కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ రామకృష్ణ

మారేడుపల్లి, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్‌లోని సమస్యలన్నీ పరిష్కస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ జె.రామకృష్ణ అన్నారు. మీట్ యువర్ మెంబర్ కార్యక్రమంలో ఆదివారం కంటోన్మెంట్ బోర్డు ఐదో వార్డులోని ప్రియా కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో సమావేశమై సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రియా కాలనీలోని సమస్యలను త్వరలోనే పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. కంటోన్మెంట్‌లో జరిగే అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారంలోనే జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం నుంచి మరిన్ని నిధులు రావడానికి కృషి చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సుబ్బయ్య, దినేష్, హరిప్రసాద్, నిఖిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): చెడు అలవాట్లకు బానిసైన ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కార్ఖాన పోలీస్‌స్టేషన్ పరిధిలోని రైల్ ఎన్‌క్లేవ్‌లోని సిక్‌విలేజ్‌లో చోటు చేసుకుంది. ఎస్‌ఐ లఖాన్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం... జనార్దన్‌బాలాజీ గత యేడాది కాలంగా బోయిన్‌పల్లి సిక్‌విలేజ్ రైల్ ఎన్‌క్లేవ్‌లో తన భార్య కుమారుడు (18)లతో కలిసి ఉంటున్నాడు. కుమారుడు రిశీత్ డీపీఎస్ పాఠశాలలో 12వ తరగతి పాసై ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలో స్నేహితులతో తిరుగుతూ చెడు వ్యసనాలకు బానిసయ్యాడు. ఆదివారం ఉదయం తల్లితండ్రులు మారేడుపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి వచ్చేసరికి కుమారుడు రిశీత్ ఇంట్లో ఓ గదిలో కొండీకి బెడ్‌షీట్‌తో ఉరివేసుకుని కనిపించాడు. స్థానికుల సహాయంతో కిందికి దించి చూడగా మృతి చెందాడని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కింద పడి మరొకరు...



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన లాలాగూడ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... లాలాగూడ రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని 35 ఏళ్ల వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వేస్టేషన్‌లో కేన్సర్ రోగి మృతి

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్‌లో కేన్సర్ రోగి మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ పండరి తెలిపిన వివరాల ప్రకారం... శనివారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ప్లాట్ ఫాం నంబర్ 9లో అపస్మారక స్థితిలో ఉన్న వెస్ట్ బెంగాల్‌కు చెందిన గోపాల్(51) అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో ఏఐజీ ఆస్పత్రిలో వైద్య చేయించి తిరిగి వెస్ట్ బెంగాల్‌కు వెళ్లేందుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. స్పృహ కోల్పోయిన గోపాల్ నిద్రలోనే చనిపోయాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈసీఐఎల్‌లో రోడ్డు ప్రమాదం.. వ్యక్తి మృతి



నర్సింహ (ఫైల్)

ఏఎస్‌రావునగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈసీఐఎల్ చౌరస్తాలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి.. కుషాయిగూడ వాసవి శివనగర్ కాలనీకి చెందిన నిడిగింటి నర్సింహ (38) శనివారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనం (ఏపి29ఎఆర్‌ఎ్‌ఎ100)పై నెహ్రూనగర్ నుంచి వాసవిశివనగర్‌లోని తన ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో ఈసీఐఎల్ చౌరస్తాలో ఎదురుగా వచ్చిన సీఎన్‌జీ గ్యాస్ డీసీఎం వ్యాన్ ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నాడు. నర్సింహ కిందపడడంతో తలకు తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. డీసీఎం వ్యాన్ డ్రైవర్ అజాగ్రత్త వల్లనే ప్రమాదం జరిగిందని మృతుడి తమ్ముడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యం

పీర్జాదిగూడ, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు పిల్లలతో సహా తల్లి అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పీర్జాదిగూడ సాయి ఐశ్వర్య కాలనీకి చెందిన జీవన్ ప్రభుత్వ ఉద్యోగి. తన భార్య మునవత్ వీణ(35), వీరి ఇద్దరి కుమారులు సంహిత్(9), శ్రీమన్విత(7)లను ఈనెల 6వ తేదిన స్కూల్ నుంచి తీసుకువస్తానని వెళ్లి పిల్లలతో సహా ఇంటికి తిరిగి రాలేదని భర్త జీవన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ గోవిందరెడ్డి తెలిపారు.

వర్గీకరణపై సుప్రీం తీర్పును పునఃపరిశీలించాలంటూ

11న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద బహిరంగ సభ

నల్లకుంట, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ ఈనెల 11న ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ డి.సర్వయ్య, కో-కన్వీనర్ చెరుకు రాంచందర్ తెలిపారు. హైదర్‌గూడలో ఆదివారం వారు మాట్లాడారు. సభకు ముఖ్యఅతిథులుగా ఉత్తరప్రదేశ్ మాజీ సీఎంలు మాయావతి, అఖిలేస్ యాదవ్, కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, ఎంపీ చంద్రశేఖర్ ఆజాద్, ఇతర జాతీయ నాయకులు హాజరవుతారని పేర్కొన్నారు. దీనికి మద్దతుగా రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్‌ల వరకు, హైదరాబాద్‌లో లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి ఇందిరాపార్కు ధర్నా చౌక్ వరకు ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



టకారబస్తీలో గణేషునికి పూజలు చేసిన ఎమ్మెల్యే పద్మారావుగౌడ్, రామేశ్వర్‌గౌడ్ కుటుంబ సభ్యులు



కంటోన్మెంట్‌లో వినాయకునికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్



గణేషునికి పూజలు చేసిన కంటోన్మెంట్ మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

గణనాథుడికి ఘనంగా పూజలు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రోత్సవాలు లష్కర్‌లో ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయకుని నామస్మరణతో సికింద్రాబాద్, సనత్‌నగర్, కంటోన్మెంట్ ప్రాంతాల్లో జోష్ నెలకొంది. విభిన్న ఆకృతులతో కూడిన గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి, భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, సాద కేశవరెడ్డి తదితరులు గణేష్ మండపాల్లో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో గణేషునికి ప్రత్యేక పూజలు చేశారు.



నామాలగుండులో వినాయకునికి పూజలు చేస్తున్న సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ



మహేంద్రాహిల్స్‌లోని ఇస్కాన్ ఆలయంలో భక్తి శ్రద్ధలతో భజనలో పాలొన్న భక్తులు



తార్నాకలో ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన మండపంలో పూజలు చేసిన మాజీ మేయర్ బండ కార్తీకా రెడ్డి దంపతులు



ఓల్డ్ బోయిగూడలో పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ మల్లిఖార్జున్



మెట్టుగూడలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సామాజిక వేత్త రాజేందర్ యాదవ్

కనులపండువగా బోయిన్‌పల్లిలో ఓనం వేడుకలు

బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): కేరళ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే ఓనం పండుగ అత్యంత గౌరవప్రదంగా జరుపుకునే పంటల పండగగా చెబుతారు. అలాంటి ఓనం వేడుకలు బోయిన్‌పల్లిలోని ఎంఎంఆర్ గార్డెన్‌లో ఆదివారం హైదరాబాద్ నాయర్స్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సురేష్ నాయర్ పర్యవేక్షణలో కనుల పండువగా ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కేరళ ట్రావెన్ కోర్ రాజవంశీయుల రాజా కుటుంబీకుడు ఆదిత్యవర్మ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేరళ సంప్రదాయ నృత్యం అనంతరం జ్యోతిని వెలిగించి ఓనం వేడుకలు ప్రారంభించారు. అనంతరం కేరళ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి పలువురు యువతీ యువకులకు ఆయన అవార్డులను అందచేసి అభినందించారు. క్రమంలో యువతీ యువకులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో నగరానికి చెందిన కేరళ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



కేరళ సంస్కృతి సంప్రదాయ నృత్యాలు చేస్తున్న నాయర్ సర్వీస్ సొసైటీ సభ్యులు

'కల్యాణలక్ష్మి'లో కమీషన్ల దందా!

- పది వేలు కమీషన్ తీసుకుని అనర్హులకు చోటు
- ప్రభుత్వ ఉపాధ్యాయురాలి కూమార్తెకు ఆర్థిక సాయం
- ఎమ్మెల్యే చేతులమీదుగా అందుకున్న టీచర్ భర్త



ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నుంచి భాగ్యలతకు బదులు కల్యాణలక్ష్మి చెక్కు అందుకుంటున్న ఆమె భర్త మధుసూదన్

సరూర్‌నగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): పేదలకు దక్కాల్సిన కొన్ని సంక్షేమ పథకాలు దళారుల కమీషన్ల దందాతో పక్కదారి పడుతున్నాయి. ఇందులో కల్యాణ లక్ష్మి పథకం ఒకటి. ఈ పథకం కింద పేద కుటుంబాల్లో ఆడపిల్లల పెళ్లికి లక్షా నూట పదహారు రూపాయల ఆర్థిక సాయం అందిస్తారు. అయితే కొందరు నేతలు పదివేల దాకా కమీషన్ తీసుకుని అనర్హులకు ఆర్థిక సాయం మంజూరు చేయిస్తున్నట్టు తెలుస్తోంది. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్‌లో తాజాగా ఓ ప్రభుత్వ ఉద్యోగి కూతురికి కల్యాణలక్ష్మి ఆర్థిక సాయం మంజూరు కావడం చర్చనీయాంశంగా మారింది. నగర శివారులోని ఓ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసే మీర్‌పేట్ నంది హిల్స్ కాలనీకి చెందిన మిద్దెల భాగ్యలత కూతురు మేఘన వివాహం గత నవంబరులో జరిగింది. భాగ్యలత ప్రభుత్వ ఉద్యోగి (టీచర్). ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆమె ఓటు హక్కు (ఐడీ నంబర్: వైయూవో 3269198) వినియోగించుకున్నట్టు ఓటరు జాబితాను బట్టి స్పష్టమవుతోంది. నిబంధనల ప్రకారం వీరికి కల్యాణలక్ష్మి పథకం వర్తించదు. కానీ కొందరు స్థానిక బీఆర్‌ఎస్ నేతలు దొడ్డిదారిలో పైరవీ చేసి వారికి ఆర్థిక సాయం (2023కేఎల్ 151170787) మంజూరు చేయించారు. ఇందుకు రూ.పది వేలు కమీషన్ తీసుకున్నట్టు స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

'ఆమె'కు బదులుగా 'ఆయన'

సాధారణంగా కల్యాణలక్ష్మి పథకం చెక్కులు పెళ్లికూతురి తల్లి పేరు మీద మంజూరవుతాయి. కాబట్టి తల్లే తీసుకోవాల్సి ఉంటుంది. మేఘనకు ఆమె తల్లి భాగ్యలత పేరు మీద చెక్కు రాగా.. తండ్రి బర్ల మధుసూదన్ (భాగ్యలత భర్త) మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి చేతుల మీదుగా అందుకోవడం గమనార్హం! గతంలో ఆమె తన బదిలీ కోసం అప్పుడు మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి వద్దకు పలుమార్లు వెళ్లినట్టు సమాచారం. దాంతో ఆమెను సబిత గుర్తు పట్టే అవకాశం ఉందని గ్రహించిన మధ్యవర్తులు భాగ్యలతకు బదులు ఆమె భర్తను ఇటీవల మీర్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి తీసుకెళ్లి సబితారెడ్డితో చెక్కు అందించడం గమనార్హం. బాలాపూర్ రెవెన్యూ కార్యాలయంలోని కొందరు కింది స్థాయి సిబ్బంది లంచాలు తీసుకుని ఇలా పైరవీకారులకు ఆర్థిక సాయం మంజూరు చేయిస్తున్నట్టు తెలిసింది.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు కల్యాణలక్ష్మి పథకం వర్తించదు. మీర్‌పేట్‌లో ఓ టీచర్ కూతురికి ఆర్థిక సాయం అందినట్టు కొందరు నా దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటాం. ఇందులో తమ సిబ్బంది పాత్ర ఉంటే వారిపైనా చర్యలు తప్పవు.

- ఇందిరాదేవి, తహసీల్దార్, బాలాపూర్ మండలం.

మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను తొలగించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం పార్టీ నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్

గోల్నాక, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): మూసీ సుందరీకరణ పేరుతో పేదల ఇళ్లను తొలగించొద్దని సీపీఎం పార్టీ నగర కార్యదర్శి ఎం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం గోల్నాకలోని ఫేరెల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సీపీఎం అంబర్‌పేట నియోజకవర్గం ఆధ్వర్యంలో నగర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.మహేందర్ అధ్యక్షతన మూసీ పరీవాహక ప్రాంత బాధితుల సమావేశంలో జరిగింది.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. రూపాయి రూపాయి జమ చేసుకుని స్థలాలు కొనుక్కొని పేదలు ఇళ్లు కట్టుకుంటే వాటిని కూల్చాలని నిర్ణయించడం తగదన్నారు. ఈ చర్యను సీపీఎం ఖండిస్తుందన్నారు. వారికి ప్రత్యామ్నాయం చూపకుండా ఇళ్లు కూలిస్తే న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. తులసీరాంనగర్(లంక) మూసీ పరివాహక ప్రాంత బస్తీ వాసులు మహేష్, దుర్గా, ఉమాదేవి, నరసింహ, కృష్ణ, సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ.. ఇళ్లు నిర్మించుకొని 70 ఏళ్ల నుంచి నివసిస్తున్నామని, ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నామని, తమ ఇళ్లను కూల్చడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో సీపీఎం అంబర్‌పేట జోన్ కమిటీ నాయకులు జి.రాములు, బి.సుబ్బారావు, షబానా, వరలక్ష్మి, అఖిల్, రియాస్ తదితరులు పాల్గొన్నారు.

'వర్గీకరణపై సుప్రీం తీర్పు ఆర్టికల్ 341కు వ్యతిరేకం'

నల్లకుంట, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341కు వ్యతిరేకం అని, ఇది రాజ్యాంగ విరుద్ధమని జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు పి. బల్వంత్‌రావు అన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో ఇప్పటి వరకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు వందకు పైగా రివ్యూపిటిషన్లు వేశారన్నారు. ఆదివారం హైదర్‌గూడలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు బీఎస్పీతో పాటు దేశంలోని దళిత ఎంపీలందరూ వ్యతిరేకమన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా దేశ రాజధాని ఢిల్లీలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంపై ఎమ్మార్పీఎస్ నేతలు వాస్తవాలు తెలియకుండా మాలలపై అసత్య ప్రచారం చేయడం తగదన్నారు.

నాచారం పారిశ్రామికవాడలో అగ్నిప్రమాదం

నాచారం, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): నాచారం పారిశ్రామికవాడలోని రోడ్డు నం. 15లో పెయింట్ (రంగుల) గోదాంలో శనివారం సాయంత్రం 4 గంటలకు అగ్రిప్రమాదం జరిగింది. ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో వెంటనే చేరుకున్న ఫైర్ సిబ్బంది ఐదు ఫైరింజన్‌లతో మంటలను అదుపుతోకి తీసుకువచ్చారు. సంఘటన స్థలానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేరుకొని పరిశీలించారు. రూ.80 వేల ఆస్తి నష్టం జరిగినట్లు ఏసీపీ చక్రపాణి తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, ఏసీపీ చక్రపాణి, సీఐ రుద్వీర్‌కుమార్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి అపూర్వ స్పందన

బంజారాహిల్స్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్డు నంబర్.12లోని ఎమ్మెల్యే కాలనీ రిక్రియేషన్ సెంటర్‌లో ఆదివారం ఏషియన్ ఈఎన్‌టీ కేర్, వివేకానంద ఆస్పత్రుల నిర్వాహకులు సంయుక్తంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. దీనిని క్లబ్ అధ్యక్షుడు వైవై. రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఈఎన్‌టీ, గైనకాలజీ, బీపీ, షుగర్, ఈసీజీ, కంటి పరీక్షలతో పాటు, వినికిడి, ఆర్థో పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. శిబిరంలో కాలనీవాసులతో పాటు క్లబ్‌సభ్యులు 200 మందికిపైగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్యులు నీలిమ, శివ, నేతి సాయిప్రసాద్, డాక్టర్ ప్రియాంకగుప్తా తదితరులు పాల్గొన్నారు.

వైద్య విధానాలను అందిపుచ్చుకోవాలి

సనత్‌నగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): న్యూరాలజీ విభాగంలో అత్యాధునిక చికిత్స విధానమైన టీఎంఎస్‌తో పాటు ఇతర వైద్య విధానాలను అందిపుచ్చుకోవాలని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప అన్నారు. నిమ్స్ ఆడిటోరియంలో ఆదివారం న్యూరాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అడ్వాన్స్‌డ్ ట్యాన్స్‌క్షనల్ మేనేజ్‌మెంట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రాక్టీస్ చేస్తున్న వైద్యులు, అత్యాధునిక చికిత్సలపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నిమ్స్ న్యూరాలజీ విభాగం హెడ్ డాక్టర్ సుప్రియాప్రభ, డాక్టర్ శిరీషా యారాడ, డాక్టర్ పద్మజ, వైద్యులు రాకేష్ బండారి, సబీనానాజ్, అఖిల్, హేమలత, అరుణ్, శాంతివీర్ తదితరులు పాల్గొన్నారు.



పికెట్‌లోని శ్రీపంచభూత భూమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఋషి పంచమిని పురస్కరించుకొని బ్రహ్మ జెట్టి శ్రీకృష్ణ అవదాని పర్యవేక్షణలో 14 కలశాల వ్రతం నిర్వహించి ఘనంగా పూజలు నిర్వహించారు.

-మారేడుపల్లి, ఆంధ్రజ్యోతి



కాప్రా చెరువును పరిశీలించి చెరువువద్ద నిమజ్జన ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుంటున్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, డీసీపీ పద్మజ


నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన రాచకొండ సీపీ

హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): రాచకొండ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని సీపీ సుధీర్‌బాబు పేర్కొన్నారు. నిమజ్జన ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా ఆదివారం ఎదులాబాద్, కాప్రా, సఫీల్‌గూడ చెరువులను సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం అధికారులతో మాట్లాడి వారికి దిశానిర్దేశం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద క్రేన్లు, బారికేడ్లు, తాగునీరు, గజ ఈతగాళ్లు, లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించామని తెలిపారు. సీపీ వెంట డీసీపీ పద్మజతోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

పక్కింటి వాళ్లతో గొడవ

- న్యాయం చేయాలంటూ హైటెన్షన్ టవర్ ఎక్కి హల్‌చల్

జవహర్‌నగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజోతి): ఇంటిముందు మురుగు పారుతుందని ఇరు కుటుంబాల మధ్య వివాదం చోటుచేసుకోవడంతో ఓ వ్యక్తి న్యాయం చేయాలంటూ హై టెన్షన్ టవర్ ఎక్కి హల్‌చల్ చేసిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంకటేశ్, భార్య లక్ష్మి, ఇద్దరు పిల్లలతో కలిసి కార్పొరేషన్ పరిధిలోని మదర్‌థెరిసా కాలనీలో నివాసం ఉంటున్నాడు. వీరి ఇంటి ముందు నుంచి పక్కింటివారి మురుగునీరు పారుతుండటంతో ఇరు కుటుంబాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్నది. దీంతో వెంకటేశ్ చెన్నాపురం వద్ద హై టెన్షన్ టవర్ ఎక్కి న్యాయం చేయాలంటూ హల్‌చల్ చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చి విద్యుత్ సరఫరా నిలిపివేసి వెంకటేశ్‌ను సముదాయించి కిందకి దింపడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. గతంలోనూ 3 సార్లు ఇలాగే టవర్ ఎక్కి చేశాడంటూ స్థానికులు తెలిపారు.



డివైడర్‌ను ఢీకొట్టిన వాటర్ ట్యాంకర్, ఊడిపోయిన వెనుక చక్రాలు

బ్రేకులు ఫెయిల్.. డివైడర్‌ను ఢీకొట్టిన వాటర్ ట్యాంకర్

కవాడిగూడ, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): బ్రేకులు ఫెయిలై ప్రైవేట్ వాటర్ ట్యాంకర్ డివైడర్‌ను ఢీకొట్టింది. దోమలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లోయర్‌ట్యాంక్‌బండ్‌లోగల ప్రైవేట్ ట్యాంకర్ యజమాని ప్రతిరోజూ గాంధీనగర్‌లో ఓ ఆస్పత్రికి నీటిని సరఫరా చేస్తుంటాడు. ఆదివారం నీటిని తీసుకెళ్తుండగా బ్రేకులు ఫెయిలవడంతో లోయర్ ట్యాంక్‌బండ్‌లో డివైడర్‌ను ఢీకొట్టింది. వెనుక చక్రాలు ఊడిపోయాయి. ఈ ఘటనతో కొద్దిసేపు ట్రాఫిక్ జామ్ అయింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ట్యాంకర్‌ను అక్కడి నుంచి తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఆ సమయంలో ఎవరూ అక్కడ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో

బీసీ రిజర్వేషన్లను 42 శాతం అమలు చేయాలి : ఆర్. కృష్ణయ్య

రాంనగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయాలని కోరుతూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆదివారం లేఖ రాశారు. ఇందుకు సంబంధించిన వివరాలను విద్యానగర్‌లోని బీసీభవన్‌లో ఆయన ఆదివారం విలేకరులకు తెలియజేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు 50 శాతం సీలింగ్ సాకుగా చూపి బీసీ రిజర్వేషన్ తగ్గించడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దీనిపై రాహుల్‌గాంధీ చర్యలు తీసుకోవాలన్నారు. బీసీ కులగణన కూడా అమలుజరిగేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. తమ డిమాండ్లపై ఈ నెల 20న బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు ఆర్.కృష్ణయ్య తెలిపారు.